క్లుప్తంగా

చేయూత

దేవరుప్పుల: ఇటీవల కడవెండికి చెందిన పెబ్లోజు వీరాచారి మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి బాల్యమిత్రులైన దేవరుప్పుల హైస్కూల్ 1988–89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ. 20,500 అందచేసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రిటైర్డ్ టీచర్ మాశెట్టి నర్సింగరావు, బాల్య మిత్రులు ఎంపీడీఓ సిహెచ్ శ్రీనివాస్, పీఇటీ హనుమంతరావు,డీలర్ బూడిద శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీకి భారీ ఏర్పాట్లు



దేవరుప్పుల: బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసుకొని ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యవేక్షణలో మంగళవారం తలపెట్టిన నియోజకవర్గ ప్లీనరీకి ఆదివారం రాత్రి భారీ కటౌట్లతో ఏర్పాట్లు చేశారు. దేవరుప్పులలో నిర్వహించే ప్లీనరీ కోసం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు జనగామ–సూర్యాపేట రహదారిలో పార్టీ శ్రేణులను ఆహ్వానించేందుకు ఇరువైపులా గులాబీమయంగా మార్చారు.

విజయవంతం చేయండి

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ పార్లమెంట్ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఇంటింటికి టీడీపీ కార్యక్రమం విజయవతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గట్టు ప్రసాద్‌బాబు, పాలకుర్తి, పెద్ద వంగర మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, భిక్షపతి, గణపురం ఎల్లయ్య, పాశం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్?

జనగామ : జనగామ పట్టణంలో అదివారం గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని స్థానికులు పట్టుకుని పోలిసులకు అప్పజెప్పినట్లు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన హోల్‌సేల్ నుంచి సదరు వ్యక్తులకు గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా వాటిని మరో వ్యక్తికి ఇస్తుండగా అక్కడే ఉన్న కొంత మంది పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇటీవల పెద్ద ఎత్తున గంజాయి ముఠాను పట్టుకొని రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. మరికొంత మందిని గురించేందుకు పోలీసులు వేట సాగిస్తున్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన బజ్జూరి జనక దత్త (18) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు స్థానిక ఎస్సై బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. జనక దత్త శనివారం రాత్రి 7 గంటల సమయంలో బైక్‌లో పెట్రోల్ పోసుకునేందుకు నల్లబండ వద్ద ఉన్న బంక్‌కు వెళ్తుండగా రోడ్డుపై అగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనక దత్త కుటుంబాన్ని ఎంపీపీ రడపాక సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు పార్టీ బృందంతో కలిసి పరామర్శించారు.

గుర్తుతెలియని వ్యక్తి..

చిల్పూరు: మండలంలోని నష్కల్‌లో ఆదివారం శాతబోయిన ఎల్లయ్య వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. వివరాలు.. ఎల్లయ్య గత మూడు రోజుల క్రితం వ్యవసాయ బావిలో, చుట్టూ చెత్తాచెదారాన్ని తొలిగించి వెళ్లిపోయాడు. ఆదివారం సాయంత్రం బావి వద్దకు రాగా వాసన వస్తుండటంతో చుట్టు పక్కల వెతికి బావిలో చూడగా శవం తేలుతూ కనిపించింది. వెంటనే చిల్పూరు పోలీసులకు, గ్రామ సర్పంచ్ కర్ణకంటి స్వప్న వెంకటేష్, ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, శాగంటి మణిలకు తెలిపాడు. వెంటనే వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని తీసేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే చీకటిపడంతో వెలికితీయడం వాయిదా వేసుకున్నారు. కాగా, నీళ్లలో బోర్లా పడిఉన్న వ్యక్తి ఎవరు అనేది ఆచూకి తెలువలేదని, అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించామని ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు.



జనగామ: చీటకోదూరులో నష్టం జరిగిన వరిపంటను చూపిస్తున్న రైతులు



జనగామ: బాధిత రైతులను ఓదారుస్తున్న బీజేవైఎం నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: మీదికొండలో ధ్వంసమైన కోళ్ల ఫారం



తరిగొప్పుల: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అకాల వర్షం.. అతలాకుతలం

● అన్నదాతలను ఆగం చేసిన వడగళ్లు

జనగామ/జనగామ రూరల్/ తరిగొప్పుల/ రఘునాథపల్లి/ స్టేషన్‌ఘన్‌పూర్/ చిల్పూరు/ లింగాలఘణపురం: జిల్లాలో ఆయా మండలాల పరిధిలో వరి, మామిడి, కోళ్ల ఫారాలకు నష్టం వాటిల్లింది. తరిగొప్పులలో అబ్దుల్‌నాగారం. అక్కరాజుపల్లి, పోతారం, బొంతగట్టు నాగారం, బొత్తలపర్రె, సోలిపూర్ గ్రామాల పరిధిలో ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లలో ధాన్యం తడిసి పోగా అధిరారులు పరిశీలించారు.

రఘునాథపల్లి మండలంలో ఫత్తేషాపూర్‌లో నష్టపోయిన వరిపంటను ఫో శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. కాగా, కన్నాయపల్లి, ఇబ్రహీంపూర్, శ్రీమన్నారాయణపురం తదితర గ్రామాల్లో 143 మంది రైతులకు చెందిన 243 ఎకరాల్లో వరికి నష్టం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో తానేదార్‌పల్లి, విశ్వనాథపురం, ఇప్పగూడెం గ్రామాల్లో వరి, మామిడికి నష్టం వాటిల్లింది. మీదికొండ గ్రామంలో ఎలబోయిన కుమారస్వామికి చెందిన కోళ్ల ఫారం ధ్వంసం కావడంతో సుమారు రూ.7లక్షల వరకు నష్టం వాటిల్లింది. చిల్పూరు మండలంలో కొండాపూర్‌లో కుమార్, సంపత్, సురేష్, మల్లేష్ తదితర రైతులకు చెందిన 16 ఎకరాల్లో మామిడి కాయలు రాలిపోగా, సర్పంచ్ రజిత పరిశీలించారు. పల్లగుట్ట గ్రామ సమీపంలో ఈదురు గాలులకు రోడ్డుపై చెట్టు కూలిపోవడంతో గ్రాస్తులు స్పందించి దానిని తొలగించారు.

లింగాలఘణపురంలో అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి ముద్దగా మారింది.

ఆదుకోవాలి..

వడగళ్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శానబోయిన మహిపాల్ డిఆమండ్ చేశారు. జనగామ మండలం గానుగుపహడ్‌లో బీజేవైఎం నాయకులు పర్యటించి బాధిత రైతులను పరామర్శించారు. ధాన్యం రాలిపోయిన రైతులు చక్రపాణి, వెంకటయ్య, కూకట్ల వెంకటయ్య పొలాలను సందర్శించగా, వారు కన్నీరు మున్నీరుగా విలపించారన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు. కాగా, వడగళ్ల బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ డిమాండ్ చేశారు.



లింగాలఘణపురం: కొనుగోలు సెంటర్‌లో తడిసిన ధాన్యం



రఘునాథపల్లి: వరిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



చిల్పూరు: పల్లగుట్ట సమీపంలో రోడ్డుపై కూలిన చెట్టును తొలగిస్తున్న గ్రామస్తులు

పెరిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



జనగామ రూరల్: పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో ఆదివారం పెరిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మద్దాలింగయ్య, ప్రధాన కార్యదర్శి వలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ముత్తినేని వెంకటరమణ, గౌరవ అధక్షుడుగా వి.రాము, అసోసియేట్ అధ్యక్షుడుగా దొంగరి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా సుంకరి దిలీప్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, శివరాములు, శ్రీను ఎన్నికయ్యారు.

27, 28న 'జన జాతర'

జనగామ రూరల్: ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే జ్యోతిబాపూలే, అంబేడ్కర్ జన జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో చేతివృత్తుల సామాజిక సమావేశం రజక సంఘం జిల్లా కార్యదర్శి మదార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహనీయులను స్మరించుకుంటూ వారి భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. శ్రీనివాస్, నర్సయ్య, యాదగిరి, మల్లయ్య, పాల్గొన్నారు.

నష్టపరిహారం అందిస్తాం..



బచ్చన్నపేట: నాగిరెడ్డిపల్లిలో పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

బచ్చన్నపేట: అకాల వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి, మొండికుంట, బచ్చన్నపేట, గంగాపూర్, ఆలింపూర్, నాగిరెడ్డిపల్లి , పడమటికేశ్వాపూర్, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, కొన్నె గ్రామాల్లో పంట నష్టాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు దిగులు చెందకూడదని వ్యవసాయ అధికారుల చేత పంటల నష్ట పరిహారాన్ని అంచనా వేయించి రైతుల వివరాలను సేకరిస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం తప్పకుండా అందుతుందని తెలిపారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ఆర్డీఓ మధుమోహన్, తహసీల్దార్ వినయలత, వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి, ఎంఆర్ఐ భగత్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, నాయకులు అంజయ్య, కనుకయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వరి పంటల పరిశీలన

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మీతండా, మాదారం, శ్రీమన్నారయణపురంలో వడగండ్లు, ఈదురు గాలులతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ ఆదివారం పరిశీలించారు. వడగండ్లు, ఈదురు గాలులతో నేలవాలిన వరి పంటను బాధిత రైతులతో కలిసి పరిశీలించి నష్టం అంచనా వేశారు. శనివారం సాయంత్రం ఆకస్మాత్తుగా వచ్చిన వడంగండ్లు, ఈదురు గాలుల వర్షంతో చేతి కందిన వరి పంట నేల పాలై గింజలు రాలాయని రైతులు వాపోయారు. తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏఓ కాకి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మీతండా, మాదారం, శ్రీమన్నారాయణపురంలో 143 రైతులకు చెందిన 243 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. రైతులకు న్యాయం జరిగేలా అధికారులకు నివేదిక పంపుతానని ఆయన పేర్కొన్నారు. ఏఈఓలు మమత, సుస్మిత పాల్గొన్నారు.

ప్రతి గింజనూ సర్కార్ కొంటుంది

రఘునాథపల్లి: రైతు సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని, రైతులు పండించిన ప్రతి గింజను సర్కార్ కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారుల చెంతకు వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రూ. 2,060 మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. అంతకు ముందు మండలంలోని కంచనపల్లి నుంచి ఇప్పగూడెంకు ఎంఆర్ఆర్ నిధులతో మంజూరైన రూ. కోటి 7 లక్షల బీటీ రోడ్డు రెన్యూవల్ పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. సర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వర్, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ చైర్మన్ మూడ్ ధర్మా, నాయకులు తిప్పారపు రమ్య, గుండె జోషఫ్, హరినాథ్, ప్రభాకర్ యాకస్వామి, శివరాత్రి రాజు, వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారని, గ్రామాల్లో రోడ్లకు మహర్దశ కల్పిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నమిలిగొండలోకి వెళ్లేందుకు రూ.1.25కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టనున్న రోడ్డు లోలెవెల్ బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని శివునిపల్లిలో, విశ్వనాథపురం గ్రామాల్లో ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో, తానేదార్‌పల్లి, ఇప్పగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలోని ఇప్పగూడెం నుంచి కంచనపల్లి రోడ్డు(ఘన్‌పూర్ మండల పరిధిలో) రూ.5.10 కోట్ల నిధులతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు రెన్యువల్ పనులను కోమటిగూడెం వద్ద ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వెంకన్న, సర్పంచ్‌లు ఉప్పలస్వామి, మల్లేశం, పరుశరాములు, అశోక్, ఎంపీటీసీలు రజాక్‌యాదవ్, శైలజఅజయ్‌రెడి పాల్గొన్నారు.



రఘునాథపల్లి: కంచనపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

కొడకండ్ల: ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరను కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సభ్యుడు సిందె రామోజీ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.

సర్పంచ్ సేవలు అభినందనీయం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి సేవలు అభినందనీయమని జడ్పీ సీఈఓ వసంత అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల శివారు శ్రీనివాస నగర్ కాలనీలో రాష్ట్రపతి దౌపదిముర్ము చేతుల మీదుగా ఉత్తమ జాతీయ పంచాయతీ అవార్డు అందుకున్న నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డిని శ్రీనివాసనగర్ కాలనీవాసులోని ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తాతాచార్యులు, సింగరాచార్యులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ పాల్గొని సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, రవీందర్‌రావు, రాంరెడ్డి, మనోహర్‌స్వామి, అనిల్‌బాబు, శేషుకుమార్, భాస్కర్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్ర మండలి ఆధ్వర్యంలో..

మండలంలోని నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డిలను సన్మానించారు. వజ్రయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యాదయ్య, భాస్కర్, సత్యనారాయణ, రవిశంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకుర్తి లయన్స్ క్లబ్‌కు అవార్డు



పాలకుర్తి: ఉత్తమ సేవలందించినందుకుగాను పాలకుర్తి లయన్స్‌క్లబ్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్, మల్టిపుల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు అవార్డును అందజేశారు. పీఆర్‌సీ సోమేశ్వర్‌రావు, జోడు వెంకటేశ్వర్‌రావు, గజ్జి యాకన్న ఉన్నారు.

వైఎస్ హయాంలోనే అన్నదాతలు సుభిక్షం

బచ్చన్నపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలోనే అన్నదాతలు సుభిక్షంగా ఉన్నారని చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బసిరెడ్డిపల్లి, బచ్చన్నపేట, తమ్మడపల్లి గ్రామాల్లో పర్యటించి వడగళ్లకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఆరుగాలాలు కష్టించి పండించిన పంట కోతకు దశకు రాగానే అకాలంగా వడగళ్లు కురియడంతో వంద శాతం పంటలు నేల మట్టం అయ్యాయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎకరాకు రూ. 50 వేల పరిహారాన్ని అందించాలనానరు. నల్లగోని బాలకిషన్‌గౌడ్, దిడ్డిగ రమేష్, మోహిన్‌రెడ్డి, రాంమోహన్ రెడ్డి, ఎనుగుల కనుకయ్య, పాషా, బండారు మల్లయ్య, బుచ్చిరాజు, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

మొండ్రాయిని మండలంగా ఏర్పాటు చేయాలి

కొడకండ్ల: పరిపాలన సౌలభ్యం కోసం మొండ్రాయి గ్రామాన్ని ప్రభుత్వం నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మొండ్రాయి మండల సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం మొండ్రాయి ఉన్నత పాఠశాలలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి వివిధ గ్రామాల వారి అభిప్రాయాలను స్వీకరించారు. పరిపాలన సౌలభ్యం, రవాణా, విద్య, వైద్యం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందేందుకై అన్ని అర్హతలు కలిగిన మొండ్రాయిని మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ముక్తకంఠంతో అందరు కోరుకుంటున్నారన్నాని ఎంఎంఎస్ఎస్ సభ్యులు వాంకుడోత్ సురేష్‌నాయక్, డాక్టర్ నరేందర్ పవార్, భూక్యా మణిరామ్ నాయక్, రాజేష్‌నాయక్‌లు తెలిపారు. నాయకులు ధరావత్ సురేష్‌నాయక్, వాసునాయక్, వెంకన్న, నరేష్, వీరన్న, ఉపేందర్, రవిందర్, మల్లేష్, సిద్ధూ, నరేష్, సందీప్, అశోక్, హరిచందర్, శ్రీను, హేమాని, మధు, క్రాంతికుమార్, రాజు, చందర్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1987–88 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంసమన్వయ కర్త బుర్ర హరికిషన్ , ఆవుల రవీందర్‌రెడ్డి (రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ కార్పొరేటర్) ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్‌ఎం రఘుజీ, పీఈటీ ప్రమోద్‌రెడ్డి, ఆకుల నర్సింహరావు, జలేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 1995–1996 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరినొకరు నెమరువేసుకొని ఎంతో ఆనందంగా గడిపారు. పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

విరాళం

లింగాలఘణపురం: మండలంలోని మాణిక్యాపురంలో ఎల్లమ్మ పండుగ సందర్భంగా ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని రూ.10వేల విరాళం అందజేశారు. సర్పంచ్ శ్వేత పూర్ణచందర్, ఉపసర్పంచ్ చాపల రవి, మాజీ సర్పంచ్ రాంబ్రహ్మం, ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు కనకరాజు, కమిటీ సభ్యులు ఉన్నారు.

ఎన్నిక

చిల్పూరు: మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ ఆధ్వర్యంలో చిల్పూరు గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోల చిన్న రమేష్, ఉపాధ్యక్షుడిగా నారగోని రవి, ప్రధాన కార్యదర్శిగా రామోజు వీరనారాయణ, కార్యదర్శిగా కొంరయ్య, కోశాధికారిగా పెరుక శంకర్, ప్రచార కార్యదర్శిగా పోలు రవి, గౌరవ అధ్యక్షుడుగా బత్తిని కిష్టయ్య తదితరులు ఎన్నికయ్యారు.

అభినందనీయం

చిల్పూరు: ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీల సమస్యలు పరిష్కరించే దిశగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు చేసిన కృషి అభినందనీయమని సంఘం అధ్యక్షుడు పోలు సాంభరాజు అన్నారు. మండలంలోని పల్లగుట్టలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో విధులు నిర్వహించే హమాలీ సంఘం ఆధ్వర్యంలో నాగరాజును ఘనంగా సన్మానించారు. దార రాజు, లింగయ్య, రమేష్, వెంకటస్వామి, శ్యాంకుమార్, కొలిపాక రాజు, కార్మికులు పాల్గొన్నారు.

పండుగలా నిర్వహించాలి

కొడకండ్ల: ఈ నెల 25న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని, అనంతరం దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నిర్వహించే ప్లీనరి సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని అన్నారు. యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం

రఘునాథపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మేడె అశోక్‌ను ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు కావటి యాదగిరి, కావటి రాజయ్య, శివరాత్రి రాజు, శాగ సురేష్, ఎండీ గౌస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు..

దేవరుప్పుల: ఇటీవల మండలంలోని ధారావత్ తండా గ్రామ పంచాయతీ పరిధి చింతబాయితండాలో కునుసోతు యాద, విజయలక్ష్మి ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆస్తి నష్టం సంభవించి నిరాశ్రయులయ్యారు. కాగా, పెద్దమడూరుకు చెందిన ఆకవరం కమాలకర్‌రెడ్డి రూ.5 వేలు పంపించగా చంద్రగిరి సంపత్ బాధితులకు అందజేశారు. సర్పంచ్ గేమానాయక్, తండావాసులు ఉన్నారు.

యువకుడికి..



జనగామ రూరల్: పట్టణంలోని ధర్మకంచకు చెందిన దిడ్డిగ ప్రశాంత్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందిని గుర్తించి తీన్మార్ మల్లన్న టీం ద్వారా రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ టీం జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్, దిలీప్, మధన్, మోహన్, బ్రహ్మచారి, రమేష్, ప్రవీన్, అభినవ్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రఘునాథపల్లి: అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు, రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్ని ఉషారవి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి వడగండ్లు, ఈదురు గాలులతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.

సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పాలకుర్తిలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం పెంచాలని అన్నారు. సమస్యల సాధన కోసం ఈనెల 25న హనుమకొండలో తలపెట్టిన రేషన్ డీలర్ల సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కమ్మగాని రమేష్, బొగ్గారపు వెంకటేశ్వర్లు, సిహెచ్ సోమేశ్, రేణుక, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

'చరిత్ర, సైన్స్‌పై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండిస్తున్నాం..'

జఫర్‌గఢ్: ఎస్‌సీఈఆర్టీ సిలబస్ నుంచి జీవ పరిణామ క్రమం పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలిగించడాన్ని, ఇంకా చరిత్ర నుంచి మొఘులుల చరిత్ర గాంధీ హత్య గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యంశాలను తొలగించడాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చరిత్ర సైన్స్‌పై మతశక్తుల దాడిగా పేర్కొంటూ నూతన విద్యావిధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వ ధ్వంస రచన ప్రారంభమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.